ChimataMusic.com

# అందమైన లోకమని.. రంగురంగులుంటాయని..

చిత్రం: తొలి కోడి కూసింది (1979)

పాడినవారు: S జానకి

గీతరచయిత: ఆచార్య ఆత్రేయ

సంగీతం: M S విశ్వనాథన్

---

పల్లవి:

అందమైన లోకమని రంగురంగులుంటాయని..

అందరూ అంటుంటారు రామ రామా..

అంత అందమైంది కానేకాదు చెల్లెమ్మా..

చెల్లెమ్మా..అందమైంది కానేకాదు చెల్లెమ్మా..

చరణం 1:

ఆకలి, ఆశలు ఈ లోకానికి మూలమమ్మా..

ఆకలి, ఆశలు ఈ లోకానికి మూలమమ్మా..

ఆకలికి అందముందా రామ రామా..

ఆశలకి అంతముందా చెప్పమ్మా.. చెల్లెమ్మా..

ఆశలకి అంతముందా చెప్పమ్మా..

అందమైన లోకమని రంగురంగులుంటాయని..
అందరూ అంటుంటారు రామ రామా..
అంత అందమైంది కానేకాదు చెల్లెమ్మా..

**చరణం 2:**

గడ్డిమేసి ఆవు పాలిస్తుంది...
పాలు తాగి మనిషి విషమౌతాడు..
గడ్డిమేసి ఆవు పాలిస్తుంది...
పాలు తాగి మనిషి విషమౌతాడు..

అది గడ్డి గొప్పతనమా..
ఇది పాల దోషగుణమా..
అది గడ్డి గొప్పతనమా..
ఇది పాల దోషగుణమా..

మనిషి చాలా దొడ్డాడమ్మా చెల్లెమ్మ..
చెల్లెమ్మా.. తెలివిమీరి చెడ్డాడమ్మా చిన్నమ్మా..

అందమైన లోకమని రంగురంగులుంటాయని..
అందరూ అంటుంటారు రామ రామా..
అంత అందమైంది కానేకాదు చెల్లెమ్మా..

**చరణం 3:**

ముద్దు గులాబీకి ముళ్ళుంటాయి..

మొగలిపువ్వులోన నాగుంటాది..
ముద్దు గులాబీకీ ముళ్ళుంటాయి..
మొగలిపువ్వులోన నాగుంటాది..

ఒక మెరుపు వెంట పిడుగూ..ఒక మంచిలోన చెడుగు..
లోకమంత ఇదే తీరు చెల్లెమ్మ..
చెల్లెమ్మా..లోతుకెళ్తే కథే వేరు పిచ్చమ్మా..

అందమైన లోకమని రంగురంగులుంటాయని..
అందరూ అంటుంటారు రామ రామా..
అంత అందమైంది కానేకాదు చెల్లెమ్మా..

## చరణం 4:

డబ్బు పుట్టి మనిషీ చచ్చాడమ్మా..
పేదవాడు నాడే పుట్టాడమ్మా..
డబ్బు పుట్టి మనిషీ చచ్చాడమ్మా..
పేదవాడు నాడే పుట్టాడమ్మా..

ఆ వున్నవాడు తినడూ..ఈ పేదను తిననివ్వడు..
కళ్ళు లేని భాగ్యశాలి నువ్వమ్మా..
ఈలోకం కుళ్ళు నీవు చూడలేవు చెల్లెమ్మా..

అందమైన లోకమని రంగురంగులుంటాయని..
అందరూ అంటుంటారు రామ రామా..
అంత అందమైంది కానేకాదు చెల్లెమ్మా..
చెల్లెమ్మా..అందమైంది కానేకాదు చెల్లెమ్మా..